## పాఠము 10: పశ్చాత్తాపము మరియు క్షమాపణ

### A. పశ్చాత్తాపానికి పిలుపు

1. మార్కు 1:14-15, మత్తయి 3:1-2, అపొస్తల కార్యములు 2:38 చదవండి. ఈ పిలుపులన్నింటిలో ఉన్న సాధారణ అంశం ఏమిటి?
2. పశ్చాత్తపము అంటే ఏమిటి?
3. యేసు తన శిష్యులకు సమస్త జనములకు తన నామములో పశ్చాత్తాపమును మరియు పాపక్షమాపణను ప్రకటించమని ఎందుకు ఆజ్ఞాపించాడు? రోమీయులకు 3:23, 2 పేతురు 3:9
4. మీరు పాపి అని, మీ పాపాల గురించి పశ్చాత్తాపపడవలసిన అవసరం ఉందని మొదట ఎప్పుడు గ్రహించారు?
5. కొందరు భయంతో పశ్చాత్తాపపడతారు. రోమాలోని క్రైస్తవులకు అపొస్తలుడైన పౌలు ఇచ్చిన సాక్ష్యము నుండి మనము ఏమి నేర్చుకోవచ్చు? రోమీయులకు 2:4
6. మన పాపాల విషయమై పశ్చాత్తాపపడవలసిన అవసరాన్ని మనకు ఎవరు తెలియజేస్తారు? యోహాను 16:7-8
7. పశ్చాత్తపము ఒకసారి జరిగే సంఘటనా? లేక జీవితంలో ఎన్నోసార్లు పశ్చాత్తాపపడవలసి ఉంటుందా? 1 యోహాను 2:1
8. నిజమైన పశ్చాత్తాపమునకు మరియు పాపము వలన కలిగిన చెడు ఫలితాలపై కలిగే బాధకు మధ్య తేడా ఏమిటి? మత్తయి 3:8, సామెతలు 4:14-15 మొదలైనవి..
9. బత్షెబాతో వ్యభిచారము చేసిన తరువాత దావీదు చేసిన ప్రార్థనలో నిజమైన పశ్చాత్తాపము ఎక్కడ కనిపిస్తుంది? కీర్తన 51:1-11
10. పరిసయ్యుడు మరియు సుంకరి గురించిన యేసు ఉపమానము నుండి నిజమైన పశ్చాత్తాపము గురించి ఏమి నేర్చుకోవచ్చు? లూకా 18:9-14
11. దేవునితో మీ సంబంధం పెరిగిన కొద్దీ పశ్చాత్తాపము గురించి మీ అవగాహన ఎలా విస్తరించింది? (చేసిన పాపాలు మరియు చేయవలసిన మంచి పనులు చేయకపోవడం ద్వారా జరిగే పాపాలు)
12. పశ్చాత్తాపమునకు మరియు ప్రభువైన యేసుక్రీస్తుపై విశ్వాసమునకు మధ్య సంబంధం ఏమిటి? అపొస్తల కార్యములు 20:21

### B. క్షమాపణ అనే వరము

1. మనము నిజమైన పశ్చాత్తాపము పొంది, మన పాపాలను ఒప్పుకొన్నప్పుడు దేవుని నుండి ఏ ఆశీర్వాదాలు లభిస్తాయి? అపొస్తల కార్యములు 2:38; 3:18-19; 1 యోహాను 1:9 మొదలైనవి..
2. మీరు నిజమైన పశ్చాత్తాపము పొంది, మీ పాపాన్ని ఒప్పుకొన్నప్పుడు పొందిన ఆశీర్వాదాల గురించి మీ సాక్ష్యం ఏమిటి?
3. "క్షమాపణ అడగడానికి నేను చాలా సిగ్గుపడుతున్నాను, అర్హుడను కాను" అని చెప్పే వ్యక్తికి మీరు ఎలా సమాధానం ఇస్తారు?
4. ప్రకటన 7:13-14లో విమోచింపబడినవారు తెల్లని వస్త్రాలు ధరించి ఉన్నట్లు చూస్తాము. వారు ఈ సంపూర్ణ శుద్ధీకరణను ఎలా అనుభవించారు? (మత్తయి 22:1-14 కూడా చూడండి)
5. క్షమాపణ మరియు శుద్ధీకరణ కొరకు తనను ఆశ్రయించేవారందరికీ దేవుడు కనికరముగలవాడని మనకు గుర్తుచేసే దేవుని వాక్యంలోని వాగ్దానాలు ఏమిటి? కీర్తన 103:8, యోహాను 6:37 మొదలైనవి.